

వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఎం జగన్

ఉప్పొంగిన జనాభిమానం ముందు...మండు వేసవి చిన్నబోయింది. నిప్పులు కురిపిస్తున్న సూరీడును లెక్కచేయక వేలాది జనం తమ ప్రియతమ నేతను చూసేందుకు తరలిరావడంతో జాతీయ రహదారి జనసంద్రమైంది. దారిపొడవునా సీఎం జగన్ సిద్ధం బస్సు యాత్రకు జనం నీరాజనం పట్టారు. హారతులిచ్చి దీవెనలు అందించారు. ఆయనతో కరచాలనానికి, సెల్ఫీల కోసం పోటీపడ్డారు. తన రాక కోసం మండుటెండలో ఎదురు చూసిన అభిమానజనానికి జగనన్న చేతులెత్తి అభివాదం చేశారు. బస్సు దిగి అక్క చెల్లెమ్మలను, అవ్వాతాతలను ఆత్మీయంగా పలకరించారు. ఆపన్నులను అక్కున చేర్చుకున్నారు. వినతులు తీసుకుని నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. మరోవైపు సీఎం బస్సు యాత్ర జైత్రయాత్రలా సాగింది...వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. సార్వత్రిక సమరానికి సన్నద్ధుల్ని చేసింది..

ఆదివారం । 21 । ఏప్రిల్ । 2024

ఆత్మీయ నేతకు నీరా'జనం' : కశింకోట మండలం చింతలపాలెంలో బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనవాహిని. (ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి









నేనున్నా...నేను విన్నా.. : బస్సుయాత్రలో వైద్యసహాయం కోసం వినతులు అందించిన ఆపన్నులకు భరోసా ఇస్తున్న సీఎం జగన్

- జైత్రయాత్రకు సిద్ధం

నీ రాకే.. జగన్మోహనం

- సీఎం మేమంతా సిద్ధం యాత్రకు జిల్లాలో బ్రహ్మరథం
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్
- మండుటెండనూ లెక్కచేయని అభిమాన జనం
- చింతలపాలెం బహిరంగ సభకు పోటెత్తిన జనసందోహం
- దారిపొడవునా హారతులు
- గుమ్మడి కాయలతో దిష్టి తీసి దీవెనలు

సాక్షి, అనకాపల్లి :

వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపింది. ఒకవైపు నోటిఫికేషన్ వెలువడి మంచి రోజులు, ముహూర్తాలు చూసుకుని పార్టీ అభ్యర్థులు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ తరుణంలో పార్టీ అధ్యక్షుడిగా సీఎం జగన్ మండుటెండను సైతం లెక్క చేయకుండా..పగలనక, రాత్రనక నిర్వహించిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు దారి పొడవునా ప్రజాభిమానం ఉప్పొంగింది.

70 కిలోమీటర్ల బస్సు యాత్ర

మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో 70 కిలోమీటర్ల మేర సాగింది. జిల్లాలో మూడు నియోకవర్గాల పరిధిలో 21 గ్రామాల మీదుగా జరిగిన బస్సు యాత్రకు ప్రజలు నిరాజనాలు పలికారు. ఉదయం 10.30 గంటలకు పాయకరావుపేట నియోజకవర్గం గొడిచెర్లలో ప్రారంభమైన బస్సు యాత్ర.. ఉద్దండపురం, కాగిత, సీతం పాలెం, నక్కపల్లి, పులపర్తి, రేగుపాలెం, యలమంచిలి బైపాస్ మీదుగా మధ్యాహ్నం 1.10 గంటలకు అచ్యుతాపురంలో గల లంచ్ పాయింట్ చేరుకుంది. అనంతరం తాళ్ళపాలెం సమీపంలో చింతలపాలెం వద్ద గల బహిరంగ సభకు 4.30 గంటల చేరుకున్నారు. సీఎం ప్రసంగం 4.50కి ప్రారంభమై 5.40 వరకు సాగింది.

ఒక్కో మాట తూటాలా..

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఉర్రూతలూగించింది. ఆయన ఒక్కో మాట తూటాలా పేలింది. ఒకవైపు చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలను చీల్చి చెండాడుతూనే.. మరోవైపు వైఎస్సార్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. సుమారు 50 నిమిషాల పాటు ప్రసంగం అనంతరం ఆయన సభా ప్రాంగణం నుంచి బయలుదేరి తాళ్ళపాలెం జంక్షన్, జామాదులపాలెం క్రాస్, బుచ్చియ్యపేట, కశింకోట, కొత్తురు, అనకాపల్లి, శంకరం, రేబాక మీదుగా యాత్ర సాగింది. రాత్రి 7.15 గంటలకు పెందుర్తి నియోజకవర్గం చిన్నయ్యపాలెం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్ యాత్ర ముగిసింది.



అదిగో జగనన్న : వెల్లువెత్తిన అభిమానం

అడ్డురోడ్డులో గుమ్మడికాయలతో దిష్టి..

సీఎం జగన్‌ను కనులారా చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి జంక్షన్‌లోను హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు. అడ్డు రోడ్డు జంక్షన్‌లో ముఖ్యమంత్రి జగన్‌కు ఘనస్వాగతం పలుకుతూ మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీశారు. మళ్లీ మీరే సీఎం అంటూ నినాదాలు చేస్తూ హారతులు పట్టారు.

సభకు పోటెత్తిన జనం..

కశింకోట మండలం చింతలపాలెం జాతీయ రహదారి వద్ద సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభ భారీ జనసందోహంతో దద్దరిల్లి పోయింది. పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు సభకు పోటెత్తారు. భగభగమంటూ నిప్పులు చెరిగిన సూర్యుడు సైతం.. సభకు హాజరైన జన సందోహాన్ని చూసి చల్లబడ్డాడు. వేలాది మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల కేరింతలు.. విజిల్స్‌తో సభ హోరెత్తింది. జగనన్న ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అన్నా.. నిన్ను మళ్లీ సీఎంగా చేసుకునేందుకు మేమంతా సిద్ధం అంటూ ప్లకార్డులు చూపిస్తూ నినాదాలు చేశారు. చంద్రబాబు వద్దు.. జగనన్నే ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఎన్నికలకు సిద్ధమా..? అని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌లో లైట్ వేసి మేమంతా సిద్ధం అని సభలో ఉన్న జనసందోహమంతా నినదించారు. చింతలపాలెం బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి వేదికకు చేరుకునే ముందు... వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు వంగపండు ఉషా**రాణి, సినీ నటుడు జోగి నాయుడు ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జగనన్న సాంగులతో వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు , జగనన్న అభిమానులు మరింత ఉత్సాహపరిచారు.**

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు..

పాయకరావుపేట నియోజకవర్గం గొడిచెర్ల క్యాంప్ దగ్గర శనివారం ఉదయం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరిగాయి. నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలేనికి చెందిన టీడీపీ సీనియర్ నేత రుత్తల ఎర్రాపాత్రుడు, రాష్ట్ర టీడీపీ యూత్ విభాగం నేత ఆడారి కిషోర్, పాపయ్యపాలేనికి చెందిన టీడీపీ సీనియర్ మహిళానేత వి.లక్ష్మి, ఎస్.రాయవరం మండలం కొన్నావానిపాలేనికి చెందిన కోర్ని బాబ్జీ వైఎస్సార్‌సీపీలో చేరారు. అదేవిధంగా కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన జనసేన సీనియర్ నేత, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డీఎంఆర్ శేఖర్, దుర్గాభవానీ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పాయకరావుపేట గొడిచెర్ల వద్ద సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థులు కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్ గణేష్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, మలసాల భరత్‌కుమార్, యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు), కంబాల జోగులు, ఈర్లె అనురాధ, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, శాసనమండలి విప్ వరుదు కళ్యాణి, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దిలీప్‌కుమార్, ఎన్నికల పరిశీలకులు బొడ్డేడ కాశీవిశ్వనాథం, రొంగలి జగన్నాథం, శరగడం చినఅప్పలనాయుడు, చిక్కాల రామారావు, సినీనటుడు జోగినాయుడు, ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణ రాజు, ముఖ్యనాయకులు వీసం రామకృష్ణ, చింతకాయల సన్యాసిపాత్రుడు, డాక్టర్ లక్ష్మీకాంత్, దాడిశెట్టి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కా చెల్లెమ్మలకు ఆత్మీయ పలకరింపు

జిల్లాలో పాయకరావుపేట, యలమంచిలి, **అనకాపల్లి నియోజక**వర్గాల్లో దారి పొడవునా జగన్‌ను **చూసేందుకు ఎండ**ను సైతం లెక్క చేయకుండా **మహిళలు, వృద్ధులు** సైతం వేచి ఉన్నారు. అలాగే **సీఎం జగన్ కూడా** జాతీయ రహదారిపై ఉన్న **గ్రామాలు, జంక్షన్‌ల** వద్ద బస్సు ఆపి మహిళలు, **వృద్ధులను ఆత్మీయంగా** పలకరించారు. మధ్యలో కొంత **మంది పలు సమస్య**లను సీఎం దృష్టికి తీసుకురాగా.. **వాటిని వెంటనే పరి**ష్కరిస్తానని భరోసా ఇవ్వడంతో **పాటు అక్కడికక్కడే** తగిన ఆదేశాలు జారీ చేశారు. **ప్రతి జంక్షన్‌లోను సీ**ఎం జగన్ బస్సు యాత్రతో పెద్ద **ఎత్తున యువత** వాహనాలు జత కలవడంతో **జాతీయ రహదారి** జనసంద్రంగా మారిపోయింది.



అన్నా మేమంతా నీ వెంటే : అక్కచెల్లెమ్మల ఉత్సాహం



మీ చల్లని దీవెనలు కావాలి : యాత్రలో తనకు జేజేలు పలుకుతున్న వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తున్న సీఎం జగన్



అపూర్వ స్వాగతం : బస్సు యాత్రలో జైజగన్ అంటూ హోరెత్తించిన జనం



వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థులు కన్నబాబురాజు, ఉమాశంకర్ గణేష్, మలసాల భరత్, అనురాధ, కంబాల జోగులు, కరణం ధర్మశ్రీ, అదీప్‌రాజ్‌లను పరిచయం చేస్తున్న సీఎం జగన్

వీరే మన అభ్యర్థులు..దీవించండి..

జిల్లాలో వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులను సీఎం జనానికి పరిచయం చేశారు. వారిని ఆశీర్వదించమని, గెలిపించమని ప్రజలను కోరారు. ముందుగా ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును చూపిస్తూ..'మీలో ఒక్కడైన మీ లోకల్‌ని..మన అభ్యర్థిగా ముత్యాలనాయుడిని ఎంపీగా నిలబెడుతున్నాను. మీ చల్లని దీవెనలతో ఆశీర్వదించండి' అని కోరారు. నర్సీపట్నం నుంచి యువకుడు ఉత్సాహవంతుడు, సౌమ్యుడైన గణేష్, అదే విధంగా అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా భరత్ పై మీ దీవెనలు ఉంచి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. చోడవరం నుంచి ధర్మశ్రీ అన్నపై దీవెనలు ఉంచాలి అని కోరారు. 'పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా అదీప్‌రాజ్‌ను నిలబెడుతున్నాను. పొట్టివాడైనా.. గట్టివాడు.. అదీప్‌ను ఆశీర్వదించాలన్నారు. పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు అన్న మనసు వెన్న...అన్నను గెలిపించాలని, యలమంచిలి నుంచి కన్నబాబు అన్నను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడుతున్నాను.. మాటలు కటువుగా ఉన్నా.. మనసు వెన్న.. కన్నబాబు అన్నను మీ చల్లని దీవెనలతో ఆశీర్వదించాలని కోరారు. అదే విధంగా మాడుగుల నుంచి నా చెల్లెలు అనురాధమ్మ నిలబడుతుంది..చెల్లెమ్మకు మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలన్నారు. దీనికి సభలో జనమంతా చేతులు ఊపుతూ అలాగే అన్నా అంటూ అభివాదం చేశారు.



'బండారు'కు నిరసన సెగ



- ఫైలా వర్గం నుంచి వ్యతిరేకత
- గవిరెడ్డి, ఫైలా వర్గాల కుమ్ములాట

8లో

జైత్రయాత్రకు సిద్ధమా...

సాక్షి, అనకాపల్లి : సీఎం జగన్ మేం సిద్ధం...బస్సు యాత్ర సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రసంగించారు. సంక్షేమ రథ సారథి మన ప్రియతమ నేత పర్యటనలో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో మరింత జోష్ వచ్చిందని, ఐదేళ్ల జగనన్న సుపరిపాలనలో మేలు పొందిన ప్రతి లబ్ధిదారు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగనన్న రాజ్యం తెచ్చుకోవాలని పిలుపు నిచ్చారు.

ఇదే జోష్ రేపటి ఎన్నికల్లో...



అనకాపల్లి జిల్లా ప్రజలు సంక్షేమ సారథి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఇదే జోష్ రేపటి ఎన్నికల్లో కూడా కనపడనుంది. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తరువాత 99 శాతానికి పైగా అమలు చేసి, ఈ ఎన్నికల్లో మేలు జరిగితేనే ఓట్లు వేయండని అడిగిన దమ్మున్న సీఎం జగనన్న. అత్యంత ప్రజాదరణ కలిగిన మన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సింగిల్‌గా ఎదుర్కోలేక ప్రతిపక్షాలు కుట్రతో ఎలా రాళ్లతో దాడి చేశారో చూశాం. ఇలాంటి కూటమి దుష్టులను ఓడించి..మళ్లీ జగనన్న రాజ్యం తెచ్చుకోవాలి.

–మలసాల భరత్‌కుమార్, అనకాపల్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

వారికి నోట్లు ఉంటే... మనకు ఓట్లు ఉన్నాయి...



వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులారా..! మన సంక్షేమ సారథి మీ ముందుకు వచ్చారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా జనరంజక పాలన అందించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాకతో అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నిలిపారు. రాష్ట్రమంతా ఫ్యాన్‌గాలి గిరా గిరా తిరుగుతుందని ..మీ మొముల్లో ఆనందం, కేరింతలు చూస్తే అనిపిస్తోంది. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిని కూటమి తరపున ఎక్కడ నుంచో దిగుమతి చేసుకుంది. వారి దగ్గర నోట్లు ఉంటే..వైఎస్సార్‌సీపీ దగ్గర ఓట్లున్నాయి. వారు నోట్లు ఇస్తే తీసుకుని ఓట్లు వైఎస్సార్‌సీపీకే వేయాలి.

– కరణం ధర్మశ్రీ, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి

పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీకి ఏడు నామినేషన్లు

తుమ్మపాల: జిల్లాలో శనివారం అనకాపల్లి లోక్ సభ స్థానానికి ఒకటి, నాలుగు శాసన సభ స్థానాలకు ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. పార్లమెంట్ స్థానానికి ఆడారి శరత్ చంద్ర (జై భారత్ పార్టీ) ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ సమర్పించారు. చోడవరం అసెంబ్లీ స్థానానికి టీడీపీ నుంచి కలిదిండి ఎస్.ఎస్.సన్యాసిరాజు(రెండు సెట్లు), మాడుగుల నియోజకవర్గానికి నవ భారత్ నిర్మాణ్ సేవా పార్టీ తరపున తాళ్ల రవి, అనకాపల్లి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఆళ్ల సత్యారాజు, యలమంచిలి నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున బొర్రా అమ్మాజమ్మ, కాంగ్రెస్ పార్టీ తరపున సుందరపు ఈశ్వరరావు (రెండు సెట్లు) నామినేషన్లు దాఖలు చేశారు. పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల నుంచి నామినేషన్లు వేయలేదు.

● జగనన్నకు జేజేలు..



జనప్రవాహం మధ్యలోంచి ముందుకు సాగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర (ఇన్‌సెట్) అభిమానుల కేరింతలు



సీఎం జగన్‌తో సెల్ఫీ తీసుకుంటున్న యువతులు



మండుటెండలో పిల్లలతో ...



సీనియర్ నాయకుడు రుత్తల యర్రాపాత్రుడు టీడీపీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనతోపాటు పాపయ్యపాలెం సర్పంచ్ వొబ్బలరెడ్డి రామలక్ష్మి కూడా చేరారు.

అన్నా... ఆదుకోండి!

● సీఎంకు మొరపెట్టుకున్న బాధితులు



సమ్మంగి సోనియారాణి



రాజాన శేషుబాబు



రామాల సత్యనారాయణ

యలమంచిలి రూరల్/నక్కపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో పలువురు తమ సమస్యలు చెప్పుకున్నారు. యలమంచిలి మండలం పురుషోత్తపురం వద్ద రాజాన శేషుబాబు తాను రోడ్డు ప్రమాదానికి గురై అంగవైకల్యం పొందానని, మోటారు బండి ఇప్పించాలని కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. అదే గ్రామానికి చెందిన సమ్మంగి సోనియారాణి రోడ్డు ప్రమాదానికి గురై కాళ్లు, కుడి చేయి చచ్చుబడిపోయి మంచానికే పరిమితమయ్యానని చెప్పుకుంది. ఎంబీఏ చదివిన తన భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వాపోయింది. తనకు రూ.3 వేల పింఛను వస్తోందని, వైద్యం కోసం మందులకే రూ.4 వేలు ప్రతి నెలా ఖర్చవుతోందని, ఆదుకోవాలని ఆమె తండ్రి సింహాచలం మొరపెట్టుకున్నాడు. మళ్లీ గెలిచిన తర్వాత తప్పకుండా సహాయం చేస్తానని సీఎం వారికి చెప్పారు. మెట్టపాలేనికి చెందిన రాజాన నాగ రాంప్రసాద్ పుట్టుకతోనే కాళ్లు, చేతులు చచ్చుబడ్డాయి. వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ వర్తించడంలేదని, ఆదుకోవాలని అతడి తల్లిదండ్రులు రమాదేవి, అప్పలనాయుడు కోరారు. దీంతో స్పందించిన సీఎం వారికి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పాయకరావుపేట మండలం నామవరానికి చెందిన రామాల సత్యనారాయణ ఏడాది క్రితం చెట్టుపై నుంచి పడిపోవడంతో నడుముకు తీవ్ర గాయమైంది. ఆరోగ్యశ్రీ వర్తించక రూ.6 లక్షలు అప్పు చేసి విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించినా నయం కాలేదని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం మంజూరు చేయాలని కోరాడు. వెంటనే చర్యలు తీసుకోవాలని తన సిబ్బందిని సీఎం ఆదేశించారు.

'బండారు'కు నిరసన సెగ

● పైలా వర్గం నుంచి వ్యతిరేకత



టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తిని నిలదీస్తున్న పైలా వర్గీయులు

దేవరాపల్లి: మాడుగుల నియోజకవర్గంలో టీడీపీ వర్గపోరు నివురుగప్పిన నిప్పులా మారింది. తాజాగా ఆ పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చిన బండారు సత్యనారాయణమూర్తికి దేవరాపల్లి మండలంలో తన తొలి పర్యటనే చేదు అనుభవం మిగిల్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పీవీజీ కుమార్‌లతో కలిసి శనివారం సాయంత్రం రైవాడ విచ్చేసిన ఆయన్ను అదే పార్టీకి చెందిన పైలా ప్రసాదరావు వర్గీయులు అడ్డుకున్నారు. వీరితో నడిరోడ్డుపై గవిరెడ్డి, పీవీజీ వర్గం కయ్యానికి దిగింది. వీరు కుమ్ములాటతో బండారు అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మూడు గ్రూపులుగా ఉన్న టీడీపీలో బండారు రాకతో నాలుగో గ్రూపు ఏర్పడిందని ఆ పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉండగా టీడీపీ అభ్యర్థిగా పైలా ప్రసాదరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, తానే టీడీపీ అభ్యర్థి అంటూ బండారు పలు గ్రామాల్లో ప్రచారం చేస్తుండటం పట్ల తమ్ముళ్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మాడుగుల నియోజకవర్గంలో బలంగా ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ ప్రచారంలో దూసుకుపోతుండగా, టీడీపీ పూటకో అభ్యర్థిని ప్రకటించి వర్గపోరుతో సతమతమవుతోంది. ఇలాగైతే వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి కనీస పోటీ ఇచ్చే పరిస్థితి ఉండదని వాపోతున్నారు.

అభిమానం... ఆకాశమంత

అందరిలో ఒకటే ఆశ...ఆత్మబంధువుని కళ్లారా చూడాలని... అందరికీ ఒకటే కోరిక మా పెద్ద కొడుకు జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని... అందరిలో ఒకటే తలంపు... అన్నా నీతోనే మేముంటామని చెప్పాలని... అందుకే ఊరూవాడా ఏకమైంది....జిల్లా నలుచెరుగుల నుంచి అశేష జనవాహిని తరలివచ్చింది... జన ప్రవాహం ఏరులై పారింది...మేమంతా సిద్ధం సభ ప్రాంగణం జనసంద్రమైంది...జగన్‌మోహన్ రెడ్డిని చూసి ఆనందపరవశంలో తేలియాడింది...కృతజ్ఞతతో ఉప్పొంగిపోయింది...జగనన్న ప్రభుత్వంలో తమకు అందిన సాయాన్ని ... తమ కుటుంబం నిలదొక్కుకున్న వైనాన్ని అడగకుండా ఎక్కడెక్కడి నుంచో తమలాగే వచ్చిన వారితో చెప్పకుని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. సభా ప్రాంగణం వద్ద జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కొందరు పంచుకున్న అభిప్రాయాలు ఇవి..

జగన్‌బాబును మరోసారి గెలిపించుకుంటాం...



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హతను బట్టి సంక్షేమ పథకాలను పొందాం..ప్రభుత్వం ఏర్పడిన తరువాత నా భర్త నూకరాజుకు నెలకు రూ.3 వేలు వృద్ధాప్య పింఛన్ వస్తోంది. వైఎస్సార్ చేయూత పథకం కింద ఏడాదికి రూ.18,750ల చొప్పున మూడు సంవత్సరాలు పొందాను. చేయూత పథకంలో తీసుకున్న నగదుతో గేదెలు కొనుగోలు చేసుకుని పాల వ్యాపారం చేసుకుంటున్నాను. మూడు సంవత్సరాల క్రితం పెద్దపాప వెంకటలక్ష్మికి వివాహం చేశాం. గత ఏడాది కుమారుడికి వివాహం జరిగింది. భార్యభర్తలు ఇద్దరం ఈ ప్రభుత్వంలో సుఖంగా జీవిస్తున్నాం. జగన్‌బాబును మరోసారి గెలిపించుకుంటాం.

–వై.జ్యోతిరత్నం, బయ్యవరం, కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా

పెట్టుబడికి రైతు భరోసా సాయపడింది



గత ప్రభుత్వంలో వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టుకోవాలంటే ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేసేవాళ్లం. కూరగాయలు అమ్మిన వెంటనే వడ్డీవ్యాపారికి నగదు చెల్లించి ఇబ్బందులు ఎదుర్కొనేవాన్ని. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 చొప్పున అందజేస్తున్నారు. ఐదు దఫాలు రైతు భరోసా పొందాను. ఆ సొమ్ముతో కూరగాయలు పండించాను. ప్రతి ఏడాది కూరగాయలు సాగు ద్వారా రూ.30 వేలు లాభం పొందుతున్నాను. రైతు భరోసాతో పాటు వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నాను. ఈ ప్రభుత్వంలో మేలు జరిగింది.

–గొర్లె పెద్దఅప్పలనాయుడు, రాజుపేట గ్రామం, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా

మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాలి



నా కుమార్తె మౌనిక చదువుకు అమ్మ ఒడి పథకం ద్వారా సాయం పొందాను. పదో తరగతి వరకూ ప్రభుత్వ పాఠశాలలో చదివించాను. ఇంటర్మీడియెట్ కె.కోటపాడులో ప్రైవేట్ కళాశాలలో చదివిస్తున్నాను. కూలిపనులు చేసుకునే మాలాంటి పేద ప్రజలకు ప్రభుత్వం ఎంతో అండగా నిలిచింది. చంద్రబాబుపాలన చూశాను, వైఎస్సార్‌సీపీ పాలనలో పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాగా అందాయి. మళ్లీ ఈ ప్రభుత్వమే రావాలని భగవంతున్ని కోరుతున్నాను.

–దొడ్డ శాంతి, వారాడ, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా

జగన్‌పై అభిమానంతో వచ్చాను..



ప్రభుత్వం అందిస్తున్న అమ్మ ఒడి ఆర్థిక సాయం వల్ల మా పిల్లలను హాయిగా చదివించుకోగలుగుతున్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతో ఆయనను చూడాలని సభకు వచ్చాను. ఎంతో ఆనందంగా ఉంది.

–రాజాన మహాలక్ష్మి, దుంగలపాలెం, యలమంచిలి మండలం

నడవలేకున్నా..



వృద్ధాప్య పింఛన్ వస్తోంది. ఆ సొమ్ము జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతోంది. నడవలేని పరిస్థితిలో ఉన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని మేమంతా సిద్ధం సభకు వచ్చాను. జగన్‌మోహన్‌రెడ్డి బాబును చూశాను.ఆనందంగా ఉంది.

–రుత్తల నూకాలమ్మ, నర్సీపట్నం.

చోడవరం టీడీపీ అభ్యర్థి కేఎస్‌ఎన్‌ఎస్ రాజు ఆస్తులు రూ.34.84 కోట్లు

చోడవరం: చోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కలిదిండి సన్యాసిరాజు (కె.ఎస్.ఎన్.ఎస్.రాజు) శనివారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి చిన్నికృష్ణకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. తనకు, తన భార్యకు కలిపి రూ.34.84 కోట్ల స్థిర, చరాస్తులున్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో చరాస్తులు విలువ రూ.1,29,80,000, స్థిరాస్తులు రూ.33.57 కోట్లుగా చూపించారు. భార్యాభర్తల పేరుమీద మొత్తం రూ.4.27 కోట్లు అప్పు ఉన్నట్టు పేర్కొన్నారు.

కేసుల వివరాలు

ఇటీవల గాంధీగ్రామంలో టైల్స్‌దుకాణంలో ఎన్‌డీఆర్ఐ అధికారుల తనిఖీలు నిర్వహిస్తుండగా బీజేపీ ఎంపీ అభ్యర్థితో కలిసి అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దౌర్జన్యం చేశారనే ఫిర్యాదుతో కె.ఎస్.ఎన్.ఎస్. రాజుపై చోడవరం పోలీసు స్టేషన్‌లో ఐపీసీ సెక్షన్లు 353, 342, 506, 201, 188ఆర్/డబ్ల్యూ129 కింద కేసు నమోదైంది.

క్లుప్తంగా

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కార్యవర్గం



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యవర్గ సభ్యులు

అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని స్థానిక నర్సింగరావుపేటలోని ఏపీటీఎఫ్ భవనంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.జగన్నాథరావు, కార్యదర్శిగా బి.ఎల్.ఎస్ శర్మ, కోశాధికారిగా కె.సత్యారావు, గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్ సోమేశ్వరరావు, సహ అధ్యక్షులుగా వి.గజ్జాలమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా వై.మురళీకృష్ణారావు, బి.సత్యనారాయణ, ఎ.సన్నిబాబు, పి.చిట్టిబాబు, జాయింట్ సెక్రటరీలుగా ఎ.సీహెచ్. కన్నబాబు, సీహెచ్ సత్యనారాయణ, ఎం.వెంకటరాజు, కె.దేముడు, మహిళా ప్రతినిధిగా కె.సరోజిని, ఈసీ మెంబర్లుగా ఆదారి సన్యాసిరావు, ఎం.వరలక్ష్మి, కె.కామేశ్వరారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెన్షనర్ల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు డి.డి. ప్రసాదరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి: మరమ్మతు పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఈఈ కె.రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. గాంధీనగరం, ఆర్అండ్బీ బంగ్లా, ఏఎంసీ కాలనీ, లక్ష్మీదేవిపేట, మిర్యాలకాలనీ, శ్రీరామ్నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న పిల్లా మోహన్రావు

అనకాపల్లి: వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు బంగారు వర్తకుడు పిల్లా మోహన్రావు తెలిపారు. మెయిన్రోడ్డులో గల బంగారం షాపు వద్ద శనివారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్లో కళాసీలు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. నిత్యం మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నారాయణరావు, బి.శ్రీనివాసరావు, ఎస్.శివ, బి.రవి, పి.చిన్ని తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి సినిమాలు

మార్కెట్ మహాలక్ష్మి	: రాజా
పారిజాత పర్వం	: సత్యనారాయణస్క్రీన్-1
టినెంట్	: సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	: షిర్డీసాయి
ఫ్యామిలీ స్టార్	: పర్తిసాయి
మంజుమ్మల్ బోయ్స్	: వెంకటేశ్వర
గుంటూరు కారం (2 షోలు)	: శ్రీసత్య
హ్యాపీడేస్(2 షోలు)	: శ్రీసత్య
డీజే టిల్లు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 72 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-10 యూనిట్లు, బి పాజిటివ్-23 యూనిట్లు, ఒ పాజిటివ్-38 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 368 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 231 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.



83వ వార్డు లక్ష్మీదేవి పేటజాజుల రమేష్ ఆధ్వర్యంలో సభకు వెళుతున్న ప్రజలు



82వ వార్డు విజయరామరాజుపేట నుంచి పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు ఆధ్వర్యంలో సభకు వెళుతున్న ప్రజలు



మేమంతా సిద్ధం సభ సమీపంలో ఫ్యాన్గుర్తుతో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



రేబాకలో మంత్రి సత్తిబాబు ఆధ్వర్యంలో బయలుదేరిన కార్యకర్తలు

మిన్నంటిన జగన్నినాదం

- మేమంతా సిద్ధం సభకు భారీగా తరలివచ్చిన జనం
- ఉరకలేసిన ఉత్సాహం.. ఉప్పొంగిన అభిమానం
- మేము మీవెంటే ఉంటామని ఆత్మీయ భరోసా

జగనన్న రాకతో అన్ని వర్గాల ప్రజల్లో ఉరకలేసిన ఉత్సాహం.. ఎవరినోట విన్నా జగన్నినాదం.. పిల్లల నుంచి వృద్ధుల వరకు తమ అభిమాననేతను చూడాలన్నదే ఆకాంక్ష... ఎన్నికల వేళ మేమంతా నీవెంటే ఉంటామని ఆత్మీయ భరోసా.. వీటన్నింటికి వేదికైంది శనివారం కశింకోట మండలం చింతలపాలెంలో జరిగిన మేమంతా సిద్ధం సభ.





ఎల్ఈడీ స్క్రీన్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రజలు

అనకాపల్లి/ కశింకోట: సంక్షేమ ప్రదాత, ప్రగతి విదాత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలని, ఆయన చెప్పిన మాటలు వినాలన్న కోరికతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు అశేషంగా తరలివచ్చారు. దీంతో చింతలపాలెంలో మేమంతా సిద్ధం సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జనాలు రోడ్లపై నిరీక్షించారు. ఇంకా చాలా మంది సభాస్థలికి సకాలంలో చేరుకోలేక బస్సుల్లోనే ఉండిపోయారు. మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సుమారు గంట సేపు ప్రసంగానికి జనం జేజేలు పలికారు. అధిక శాతం మహిళలు వివిధ ప్రాంతాల నుంచి ఉత్సాహంగా తరలి వచ్చారు. భారీగా వాహనాల్లో తరలిరావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. ఒక వైపు తాళ్లపాలెం, మరో వైపు యలమంచిలి నుంచి రెండు వైపులా సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా సభా వేదిక వరకు జనసందోహం నెలకొంది.

సభ ముగిసిన తరువాత ముఖ్యమంత్రి బస్సులో నుంచి ప్రజలకు దారి పొడవునా అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. తాళ్లపాలెం, పరవాడపాలెం, బయ్యవరం, కశింకోట, అనకాపల్లి మండలం పిసినికాడ, కొత్తూరు, అనకాపల్లి బైపాస్, తోటాడ జంక్షన్, శంకరం, రేబాక మీదుగా సబ్బవరం మండలం వైపు బస్సు యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు ముఖ్యమంత్రికి నీరాజనాలు పలికారు.



జగనన్నను చూసిన ఆనందంలో..



80వ వార్డు గవరపాలెం నుంచి బయలు దేరిన బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న నేతలు

తండోపతండాలుగా..

చింతలపాలెంలో మేమంతా సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్కుమార్, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, 80,81, 82, 83, 84 వార్డుల ఇన్చార్జ్లు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, జాజుల రమేష్, కోరుకొండ రాఘవ వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

- అనకాపల్లి మండలంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్, ఆధ్వర్యంలో 32 పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా సీఎం బహిరంగ సభకు తరలివెళ్లారు. సీఎంగా జగన్మోహన్రెడ్డి గెలుపు ఖాయమని ప్రభుత్వ పథకాలు సకాలంలో అందించిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కిందని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు.
- కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్ రాజు, వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, మార్కెట్ కమిటి చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెంటకోట శ్రీనువాసరావు, వైఎస్ ఎంపీపీలు నమ్మి మీన, పెంటకోట జ్యోతి, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు తదితరుల ఆధ్వర్యంలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో ఉత్సాహంగా తరలి వెళ్లాయి.
- సభా ప్రాంగణం కిక్కిరిసి పోవడంతో బయట ఉండిపోయిన ప్రజలు ఎల్ఈడీ స్క్రీన్లవద్ద సీఎం ప్రసంగాన్ని వీక్షించారు.

తుమ్మపాల: అనకాపల్లి మండలంలో తుమ్మపాల, మార్టూరు, కొండుపాలెం, సీహెచ్ అగ్రహారం, పాపయ్యపాలెం, కోడూరు, రేబాక, శంకరం, గోపాలపురం, బట్లపూడి, అక్కిరెడ్డిపాలెం, గొలగాం తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే వస్తారని జగన్కే తమ మద్దతు అంటూ మహిళలు పెద్ద సంఖ్యలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మేమంతా సిద్ధం సభకు తరలి వచ్చిన జనప్రవాహం (ఇన్సెట్) అభివాదం చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి



బస్సులోంచి అభివాదం చేస్తున్న సీఎం



అక్కిరెడ్డి పాలెం నుంచి బయలు దేరిన మహిళలు, పార్టీ కార్యకర్తలు



సిరసపల్లి నుంచి మేమంతా సిద్ధం సభకు వెళుతున్న మహిళలు



మేమంతా సిద్ధం సభకు బస్సులో బయలుదేరిన వృద్ధులు, మహిళలు



బట్లపూడి నుంచి బస్సులో బయలు దేరిన కార్యకర్తలు

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు 3,695 దరఖాస్తులు

తుమ్మపాల: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కేటాయించే 25శాతం సీట్లకు జిల్లాలో 3,695 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. వారిలో 2,980 మందిని ఎంపిక చేసి ఒకటవ తరగతిలో ప్రవేశాలు కల్పించనున్నట్టు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని 300 పాఠశాలల్లో సీట్ల వివరాల ప్రకారం ఈనెల 23న మొదటి రౌండ్ లాటరీ ప్రకారం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు సర్టిఫికెట్ల తనిఖీ నిర్వహిస్తారని చెప్పారు. మే 8న రెండవ దఫా లాటరీ నిర్వహించి 15వ తేదీన సర్టిఫికెట్లు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మూడవ రౌండ్ మే 22న ప్రారంభించి 23నాటికి విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు షెడ్యూల్ ప్రకారం అవసరమైన విద్యా అర్హత సర్టిఫికెట్లతో సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు.

రైలు ఢీకొని వృద్ధుడి మృతి

ఎస్.రాయవరం: నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్టు తుని రైల్వే ఎస్ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ శనివారం తెలిపారు. తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న ట్రాక్పై 65 ఏళ్ల వయసు గల వృద్ధుడు మృతి చెంది ఉన్నట్టు చెప్పారు. రైలు ఢీకొని మృతదేహం నుజ్జునుజ్జు అయిందన్నారు. ఎరుపు, నలుపు రంగు గల టీ షర్టు పడి ఉందని, మరే ఆధారాలు లభ్యం కాలేదన్నారు. మృతదేహాన్ని తుని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తుని రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి

రాంబిల్లి: వైఎస్సార్సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. దిమిలి గ్రామంలో టీడీపీకి చెందిన నగిరెడ్డి నానితో పాటు పలువురు శనివారం వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కన్నబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి రాజు మాట్లాడుతూ, మే 13న జరిగే ఎన్నికల్లో విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ (తేజ) తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్సీపీలో చేరిన వారితో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ముత్యాలనాయుడు, కన్నబాబు

వైఎస్సార్సీపీ గెలుపు కోసం బైక్పై ప్రచారం

- వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని
- శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకూ విస్తృతంగా కాన్వసింగ్

అనకాపల్లి: రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, సీఎంగా మళ్లీ జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతూ శ్రీకాకుళం పట్టణానికి చెందిన జి.సన్యాసిరావు తన బైక్పై ఊరూవాడా విస్తృతంగా ప్రచారం చేశారు. 15 రోజుల కిందట శ్రీకాకుళం నుంచి బయలుదేరిన ఆయన విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి జిల్లాల్లో ప్రచారం చేశారు. తిరుగుప్రయాణంలో అనకాపల్లి నియోజకవర్గంలో కశింకోట మండలం చింతలపాలెంలోని 'మేమంతా సిద్ధం' బహిరంగ సభ ప్రాంగణానికి ఆయన తన ద్విచక్ర వాహనంపై శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ప్రచారం చేస్తూ చింతల పాలెం బహిరంగ సభకు వచ్చినట్టు చెప్పారు.



జగన్మోహన్రెడ్డి మరోసారి సీఎం అవ్వాలని బైక్పై ప్రచారం చేస్తున్న సన్యాసిరావు

గ్రామ వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



రాజీనామా లేఖలు చూపుతున్న కొత్తకోట వలంటీర్లు



రాజీనామా పత్రాలను కార్యదర్శికి అందిస్తున్న జెడ్.కొత్తపట్నం గ్రామ వలంటీర్లు



రాజీనామా చేసిన కొమరవోలు వలంటీర్లు



రాజీనామా పత్రాలను సెక్రటరీకి అందజేస్తున్న తారువ వలంటీర్లు



రాజీనామా పత్రాలను అందజేస్తున్న నాగయ్యపేట వలంటీర్లు

రావికమతం/రోలుగుంట/దేవరాపల్లి: రావికమతం మండలంలో కొత్తకోట, జెడ్.కొత్తపట్నం గ్రామ వలంటీర్లు 67 మంది శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారి రాజీనామా లేఖలను ఎంపీడీవో భానోజీరావుకు, ఆయా గ్రామాల సచివాలయ కార్యదర్శులకు అందజేశారు. రోలుగుంట మండలం కొమరవోలు గ్రామ సచివాలయం నుంచి 9 మంది వలంటీర్లు రాజీనామా చేసి పంచాయతీ కార్యదర్శి లాలం శివకు అందజేశారు. దేవరాపల్లి మండలం తారువలో 8 మంది వలంటీర్లు స్థానిక పంచాయతీ సెక్రటరీ పి.అప్పలనాయుడుకు, నాగయ్యపేటలో ముగ్గురు వలంటీర్లు స్థానిక సచివాలయ అధికారి సునీతకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వలంటీర్ వ్యవస్థ ప్రవేశ పెట్టి ప్రజలకు స్వచ్ఛమైన సేవలందిస్తున్నారన్నారు. తమపై అక్కసుతో చంద్రబాబు, పవన్కల్యాణ్ నిత్యం నిందిస్తుండటమేగాక తన అనుయాయులతో కోర్టు ద్వారా ఎలక్షన్ కమిషన్కు ఆదేశాలిప్పించి ప్రజా సేవకు దూరం చేశారన్నారు. దీంతో తామంతా మూకుమ్మడి రాజీనామాలు చేసి, ఇకపై ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటామని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తెలిపారు.

నామినేషన్కు తరలి రావాలని పిలుపు

ఎస్.రాయవరం : పాయకరావుపేట వైఎస్సార్సీపీ అభ్యర్థి కంబాల జోగులు సోమవారం నామినేషన్ వేయనున్నారని, ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు అన్నారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద శనివారం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్సీపీ అభిమానులు నామినేషన్ ఘట్టానికి పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. అడ్డురోడ్డులో సీఎం జగన్మోహన్రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేసినందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే వైఎస్సార్సీపీని గెలిపిస్తాయన్నారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, పార్టీ నాయకులు వెలగా శ్రీనివాసరావు, గుర్రం నానాజీ, గంగబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న బొలిశెట్టి గోవిందు

భీమేశ్వర పాలేశ్వర స్వామి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

మునగపాక : మునగపాక పంచాయతీ వీధిలోని భీమేశ్వర పాలేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 23న ఆలయ ప్రాంగణంలో శివ పార్వతుల కల్యాణం ఘనంగా జరపనున్నారు. ఈ మేరకు శనివారం రాట మహోత్సవం జరిపారు. వేద పండితులు వెలవలపల్లి కోటేశ్వరశర్మ నేతృత్వంలో పూజలు చేశారు.